# శిష్యాదిచ్ఛేత్ పరాజయం

పద్ధతి ప్రకారం సమర్పయామీ అయితే పని బహు సులువు సుమా! అప్పటి నుంచి మునిసిపాలిటీ పనికి సత్యనారాయణను, ఆస్పత్రి పనికి అక్కలు నాయుడిని, ఆర్టీసీ పనికి సుధాకర్‌ని, కలెక్టరాఫీసు పనికి రామిరెడ్డిని కలవడం, చిన్న చిన్న లెవెల్స్‌లో తడపడం లాంటివి జీవితంలో ఇమిడ్చాల్సిన సులువైన పద్ధతు లన్నింటినీ 'మాస్టర్' చేశాడు.

మరి అతని పరాజయం ఎవరి చేతిలో?



ఎస్. చంద్రశేఖర్

కృష్ణారావు నరసన్నపేట హైస్కూలుకు ఇరవై ఏళ్ళు హెడ్‌మాస్టారు చేసి ఆ మధ్య రిటైర్ అయ్యాడు. అందరూ మాస్టా రంటారు. మాస్టారు నీతికి, నిజాయితీకి, నిలకడకు, ఆదర్శాలకు, ఆత్మాభిమానానికి నిదర్శనం. ఈ ఇరవై ఏళ్ళలో స్వంతానికి చేసుకున్నది సున్న. తన ఆస్తి వైజాగ్‌లో ఓ చిన్న ఫ్లాట్, భార్య, ముగ్గురు పెళ్ళికాని అమ్మాయిలు. సర్వీసులో ఉన్నంతకాలం స్వార్థం తనలో చోటు చేసుకుండా పరులకోసమే బ్రతికాడు. అంచేత ఆయన షష్టిపూర్తికి వేలకు వేల విద్యార్థులు ఎంతో పెద్ద పెద్ద ఉద్యోగాలు ప్రస్తుతం వెలిగిస్తూ మాస్టారుకి పాదాభివందనం చేశారు. నరసన్నపేటకు వెలుగు వన్నెలు తెచ్చిన మొట్టమొదటి కార్యక్రమం ఆయన షష్టిపూర్తి అనే చెప్పాలి.

ఎన్నో గుణగణాలతో దశాబ్దాలు కీర్తి గడించిన మాస్టారుకు రిటైరయ్యాక ఆయన గుణాలు, కీర్తి, ఆదర్శాలు అన్నీ భారంగా కనబడ్డాయి. రిటైర్‌మెంట్ జీవితంలో కొత్త మలుపు. పిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలి, పెన్షన్ పేపర్స్ సెటిల్ చేయించాలి, వైజాగ్‌లో ఇంటి ప్లానుకు ఆమోదం తెప్పించాలి, బాంకు అప్పులు తెచ్చుకోవాలి. కాబోయే అల్లుళ్ళకు వంగి నమస్కారాలు చేయాలి, భార్య చెప్పినట్లు నడుచుకోవాలి. బంధువులకు ఉత్తరాలు రాయాలి, భార్యకూ, తనకూ కొత్త కొత్త జబ్బులకు, అనుమానాస్పదమైన నొప్పులకు డాక్టర్లను సంప్రదించాలి. చేసిన చిన్న చిన్న అప్పులను త్వరలో తీర్చాలి - ఇవీ ఇప్పటి అవసరాలు. ఆత్మాభిమానులకు ఇవి కష్టసాధ్యం.

ఆమధ్య మునిసిపల్ ఆఫీసుకు ప్లాన్ గురించి వెళ్ళాడు. ఆ ఆఫీసును చూసి చాలా బాధపడ్డాడు. పొద్దుటే పదింటికి వెళ్ళి పన్నెండు వరకూ అటూ, ఇటూ తిరిగాడు. తెలిసినవాడు ఒక్కడూ కనబడలేదు. ఒక్క బంట్రోతు కూడా ఇతనివైపు మర్యాదగా, మంచిగా చూడలేదు. ఒక్క గుమాస్తా కూడా ఇతను తన పని గురించి ఎవరిని సంప్రదించాలో చెప్పలేదు. అసలు ఆఫీసులో ఉండవలసినచోట మనుషులే లేరు. ఒక్క మహానుభావుడు మాత్రం ఇతని వాలకం చూసి, విషయం తెలుసుకుని - "మీరు సాయంత్రం అయిదింటికి వచ్చి ఫలానా రూములో సంప్రదించండి" అని చెప్పాడు.

అయిదింటికి ఎంతో ఉత్సాహంతో బయలుదేరాడు. అయిదింటికి ఈ ఆఫీసులోకి వెళ్ళటం కంటే, చేపల మార్కెట్‌లోకి వెళ్ళటం సులువు. ఆఫీసు కారిడారులో మనుషులు, ఆఫీసులో మనుషులు, సిగరెట్టు పొగ, కిళ్ళీల కంపు, ఎంగిళ్ళు, చుట్టకంపు - భరించలేని విషాదం.

ఆఫీసులో అటూ, ఇటూ తిరుగుతుంటే ఓ చోట 'ప్లానింగ్ ఆఫీసర్' అనే బోర్డు కనిపించింది.

బయట ప్యూన్ ఎవరూ లేరు కాబట్టి ధైర్యం చేసి లోపలికి ప్రవేశించి - "నమస్కారం సార్! నేను రిటైర్డ్ హెడ్మాస్టార్ని" అన్నాడు.

ఆ ఆఫీసరు "ఇది ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కాదండీ!" అన్నాడు.

"తెలుసు, నే నొక బిల్డింగ్ ప్లాన్ సబ్మిట్ చేసుకున్నాను. నా మీద దయ ఉంచి అది అప్రూవ్ చేయించగలరు."

"మీరు సబ్మిట్ చేసుకున్నవారి వద్దకే వెళ్ళండి" అన్నాడు వ్యంగ్యంగా ఆఫీసరు.

ఇతనితో సంవాదంతో ఉపయోగం లేదని బయటికి వచ్చేశాడు. ఆయన ప్లాన్ పేపర్స్ ఎవరి ద్వారానో ఈ ఆఫీసుకు పంపాడు. ఇప్పుడు ఆ విషయంలో తల దూర్చేందుకు ఆయన చాలడని తెలిసిపోయింది.

కారిడార్‌లో ఎవరో - "మాస్టారూ! ఆగండి" అన్నారు.

"ఓ! సత్యనారాయణా, నీవటయ్యా!"

"ఏమి టిలా వచ్చారు?" అని సత్యనారాయణ ఆప్యాయంగా మాట్లాడాడు.

వచ్చిన పని సెల విచ్చాక సత్యనారాయణ మాస్టారిని ఒక సెక్షన్‌కి తీసుకెళ్ళి ఒకరికి పరిచయం చేశాడు. పద్ధతి ప్రకారం సమర్పయామీ! పని బహు సులువు. వారంలో ప్లాన్ వచ్చేసింది.

అప్పటి నుంచి మునిసిపాలిటీ పనికి సత్యనారాయణను, ఆస్పత్రి పనికి అక్కలునాయుడిని, ఆర్టీసీ పనికి సుధాకర్‌ని, కలెక్టరాఫీసు పనికి రామిరెడ్డిని కలవడం, చిన్న చిన్న లెవెల్స్‌లో తడపడం లాంటివి సంవత్సరం తిరగకముందే జీవితంలో ఇమిడ్చాల్సిన సులువైన పద్ధతు లన్నింటినీ 'మాస్టర్' చేశాడు మాస్టారు.

సినిమాలకు వెళ్ళి బ్లాకులో టిక్కెట్లు కొనడం కూడా అలవరచుకున్నాడు. వెనకటికి విద్యార్థులు కనిపిస్తే వాళ్ళే తప్పుకునేవారు. కొందరు పారిపోయేవారు. రిటైరయ్యాక వాళ్ళు నమస్కరిస్తే ఆయన చిరునవ్వు ప్రసాదించేవారు. ఇప్పుడు ఆయన పలకరించడం నేర్చుకున్నాడు.

వీ టన్నిటికంటే ఇటీవలి సంఘటన ఒకటి అతన్ని చిత్తు చేసింది. అది డిసెంబరు నెల. మద్రాసులో మాస్టారి తమ్ము డున్నాడు. తమ్ముడితో సంప్రదించాల్సిన విషయాలు చూసుకున్నాక కొన్ని రోజు లక్కడే ఉండదలిచాడు. ఇంతలో "పెద్ద కూతురికి సంబంధం వచ్చింది, వైజాగ్ రమ్మని" టెలిగ్రామ్ వచ్చింది.

ఆ రోజు ఆదివారం. వైజాగ్ వెళ్ళేందుకు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో కరెంటు బుకింగులో టికెట్ కొని వీలైనంత త్వరలో ఇల్లు చేరాలని రైళ్ళ టైమింగ్స్‌ను స్టడీ చేస్తే, విజయవాడ వరకు మద్రాస్-హైదరాబాద్ రైల్లో వెళితే, రాత్రి రెండింటికి విజయవాడలో హైదరాబాదు నుంచి వైజాగ్ వెళ్ళే గోదావరి దొరుకుతుందని తెలిసింది.

సెంట్రల్‌లో సెకండ్ క్లాస్‌లో ఎక్కేందుకు ఇటువైపు నుంచి అటువైపు వరకు హైదరాబాదు రైలుని నిశితంగా ఖాళీ కోసం పరికించాడు. అన్నీ రిజర్వ్డు కంపార్ట్మెంట్స్. తప్పితే ఒకటి రెండు ఫస్ట్ క్లాస్ బోగీలు మరీ ఖాళీగా ఉన్నాయి. ఒక బోగీ దగ్గరకి వెళ్ళి ఫస్ట్ క్లాస్ అటెండర్‌కు ఒక ఇరవై సమర్పయామి చేసి, లోపల కూర్చున్నాడు.

రాత్రి పన్నెండుకు విజయవాడ. ఈ లోపల అటెండరు చలువ వల్ల కాఫీలు, టీలు, భోజనాలు ఫస్ట్ క్లాసు స్థాయిలో జరిపించాడు. అప్పు డనిపించింది - డబ్బుంటే ఎప్పుడూ ఇదేవిధంగా ప్రయాణించటంలో ఒక లెవెల్, ఒక డిగ్నిటీ, ఒక హుందాతనం లభిస్తుందని. అంతే కాదు కొన్ని సమస్యలు, కొన్ని విషయాలు మరిచిపోవచ్చు. కొన్ని కొత్త కొత్త ఆలోచనలు వస్తాయి కూడా. జీవితమంతా త్రీటైర్‌కు బానిసగా ఉండటంలో ఉండే మురికి, కంపు, అడుక్కునేవాళ్ళు అడుక్కుంటూ, పాడుకుంటూ వచ్చేవాళ్ళు, నేల తుడిచే గుంట వెధవలు, కాఫీ, టీ లమ్ముతూ సీట్లన్నీ ఖరాబు చేసే దౌర్జన్య జీవులు, బ్రతుకు భారాన్ని గుర్తు చేసే పుస్తకా లమ్మేవాళ్ళు, గుడ్డివాళ్ళు, కుంటివాళ్ళు, జేబు దొంగలు, టిక్కెటు లేనివాళ్ళు, పక్క స్టేషన్‌లో దిగిపోదామని దౌర్జన్యంగా చోటు చేసుకుని పేకాట ఆడేవాళ్ళులాంటి మామూలు ఫక్కీకి దూరంగా ఉండకపోతే, జీవితానికి ఓ క్లాస్ రాదని ఆయనకు తెలిసిపోయింది.

విజయవాడ వచ్చేసింది. గోదావరిలో ఎక్కడ మంటే అ దొక యజ్ఞం. దొరికితే మాత్రం ఉదయం ఎనిమిదింటికే వాల్తేరు చేరవచ్చు. న్యూస్ పేపర్ కొందామని స్టాల్ వైపు నడిచాడు. అక్కడ ఓ పోర్టరు మాస్టారు వైపే అనుమానాస్పదంగా చూస్తున్న ట్లనిపించింది.

"చూడయ్యా, ఇలా రా!" అన్నారు మాస్టారు.

వాడు అవలిస్తే పేగులు లెక్కపెట్టేవాడు. దగ్గరగా వచ్చాడు. "ఏందీ గోదావరికా?" అన్నాడు.

వా డేం తాగాడో, వాడి దగ్గర విపరీతమైన కంపు. కాని, పనికొచ్చేవాడులా ఉన్నాడు.

"మీ టికె ట్టిలా గివ్వండి. నే నన్నీ చూసుకుంటాను. ఆ కుర్చీలో కూర్చుని, చుట్ట కాల్చే టికెట్ కలెక్టర్ ఆ బండి కొస్తారు" అన్నాడు.

టికెట్టు వీడి కిస్తే, రైలు వచ్చాక వీడు కనబడకపోతే తిరిగి టికెట్ సంపాదించడం అసంభవం.

"లాభం లేదు, రైలు నేను ఎక్కగలను" అన్నాడే గాని, ఓ పక్క గుండెల్లో పీకుతోంది - 'వెధవది కొంచె డబ్బు ఖర్చుపెడితే పోయేదానికి, అనవసరంగా వచ్చిన ఆఫర్ పోగొట్టుకున్నా నేమో' నని.

ఓ విధంగా చూస్తే, ఆ టీ.సీ. కూర్చున్న విధానం, చుట్ట కాల్చటం, తలకు మఫ్లర్ చుట్టుకోవటం, పోర్టర్లతో జోక్స్ వేస్తుండటం, కోటుకు బదులు పోలీసు స్వెటర్ వేసుకుని ఉండటం, వాళ్ళ వెకిలితనానికి మూలం కొంచెం పుచ్చుకున్నట్లు అగుపించడం - ఇవన్నీ మర్యాదకరంగా లేని విషయాలు. కాని 'అర్ధరాత్రికీ, ఆర్డినరీ జనానికీ రూల్సేమిటి' అనుకొని, టీ తాగి, పేపరు చదివి, హుందాగా అటూ ఇటూ తిరుగుతుంటే రైలు వచ్చే శబ్దం వినిపించింది.

ఇంతలో పడిపడిగా పోర్టరు మాస్టారుని సమీపించి, 'మాస్టారూ! మీరు ఆ టీ.సీ. ఎంబడే ఎళ్లండి, మీకు సీటు ఇచ్చేవరకూ మిమ్మల్ని ఆయన సీటులో కూర్చోమన్నారండీ!" అని చెప్పి స్పీడ్‌గా వెళ్ళాడు.

వాడు తాగి ఉన్నా గొప్ప యాక్టివ్‌గా ఉన్నాడు. మాస్టారుకు ఇది విన్న తర్వాత కొండంత ధైర్యం వచ్చింది.

ఒక్కొక్క టీ.సీ. వెంట, వి.ఐ.పి. సెక్యూరిటీలా కనీసం పదిమంది రైల్లోకి ఎక్కవలసిన వాళ్ళు తోసుకుంటూ పోతున్నారు. మాస్టారు మాత్రం టీ.సీ. ఎక్కిన బోగీలో ఎక్కి అతని సీట్లో కూర్చున్నాడు. ఛార్ట్ చూసి, ఒక్క ఖాళీ కూడా లేకపోవడంతో తక్కిన వాళ్ళందరినీ నిర్దాక్షిణ్యంగా దింపేశాడు. కానీ రైలు కదిలేముందుగా అర్ధగురిని పోర్టర్ రికమెండేషన్‌తో ఎక్కించాడు. వా ళ్ళందరూ సీట్లూ, బెర్తులూ లేనందున నేలపైన షీట్స్ వేసుకుని పడుకున్నారు.

చలి విపరీతంగా ఉంది. గోదావరి మహావేగంగా పోతోంది. ఏలూరులోగాని, గూడెంలోగాని, నిడదవోలులోగాని ఒక్కరూ దిగలేదు. ఉదయం నాలుగింటికి రాజమండ్రి.

మాస్టారి భుజం తట్టి - "ఏమండీ! మీరు ముప్పయి ఆరు లోయర్‌లో పడుకోండి" అన్నాడు టీ.సి. బ్రతుకుజీవుడా అనుకుంటూ కృష్ణారావు మాస్టారు కూర్చుని కూర్చుని చెక్కలా తయారైన

## న్యూటన్ టెలిస్కోపు



*ప్రఖ్యాత భౌతిక శాస్త్రజ్ఞుడు సర్ ఐజాక్ న్యూటన్ 1642-1727 మధ్య కాలంలో పరిశోధనలు చేశాడు. గురుత్వాకర్షణ శక్తి సిద్ధాంతాలనే కాక, ఖగోళశాస్త్ర పరిశోధనల గురించి వివరంగా మనకు తెలియకపోయినప్పటికీ, పైన కనిపించే టెలిస్కోపు న్యూటన్ స్వయంగా తయారుచేసింది. ఈ టెలిస్కోపు ప్రధాన గొట్టం పొడవు 23 సెంటీమీటర్లు.*

వల్లాల సుషమ [బలపాల]

శరీరాన్ని మువ్వయి ఆరుకు చేర్చాడు.

నంచీని దిండుగా చేసి పడుకోబోతుంటే టీ.సీ. వచ్చి, లైటు వేసి - "మీది ఇవ్వండి" అని చెయ్యి చాపాడు. ఎంత ఇవ్వవలసిందీ ఎవరూ చెప్పలేదు కాబట్టి, ఇద్దరికీ గౌరవంగా ఉండేట్లుగా ఇవ్వవలసినంత ఇచ్చేశాడు. నిద్ర కుపక్రమించాడు. లోయర్ బెర్త్ ఎంతో హాయిగా ఉంది. మనసులో టీ.సీ.కి ధన్యవాదాలు చెప్పుకున్నాడు. కప్పుకునేందుకు ఏమైనా తెచ్చుకుంటే బావుండే దనిపించింది. ఏదోవిధంగా కిటికీలన్ని వేసి, ముడుచుకుని నిద్రపోయాడు. ఉదయం ఏడున్నరకు టీ.సీ. వచ్చి "మాస్టారు అనకాపల్లి వచ్చేసింది" అన్నాడు. లేవబోతూ చూస్తే తన ఒంటిపైన మంచి రగ్గు కప్పి ఉంది.

"ఈ రగ్గు?"

"అది నాదేలెండి!"

"చాలా థాంక్సండీ!" అని రగ్గును తొందరగా మడత వేసి వెన క్కిచ్చేశాడు. కానీ "ఈ వెధవను ఎక్కడో చూశానే" అని మాస్టారుకి కాస్త అనుమానం కలిగింది. అయినా అంతమందిలో అడగటం బావ్యం కాదని సాహసించలేదు.

వైజాగ్ వెళ్ళిన సాయంకాలం నరసన్నపేట వెళ్ళాడు మాస్టారు. పెళ్ళి పెద్దలు అయిదారుగురు వచ్చి వెళ్ళారు. మరునటి రోజు ఊళ్ళో ఫ్రెండ్స్‌ని కలుద్దామని టౌన్‌హాల్ వైపు వెళ్ళాడు. అక్కడ రామలింగ పట్నాయక్ కనబడ్డాడు. పట్నాయక్ ఆర్మీలో ఒక చిన్న ఉద్యోగం నుంచి రిటైరయ్యాడు. ఆయనకు ఒక కొడుకు, తర్వాత ముగ్గురు కూతుళ్ళు.

"పట్నాయక్‌గారూ! మీ కొడుకు ఏం చేస్తున్నాడు? అమ్మాయిలు ఎలా ఉన్నారు? స్కూల్లోనూ, కాలేజీలోనూ జులాయిలా తిరుగుతూండేవాడు" అన్నాడు.

"అబ్బే! అ దేం లేదండీ! ఇప్పుడు బావున్నాడు. లేదంటే బి.ఏ. పూర్తి చేయలేకపోయాడు. వాడి గేమ్స్, స్పోర్ట్స్ వల్లే ఉద్యోగం వచ్చింది. స్వంత డబ్బుతో ఈ రెండేళ్ళలో మూడు పెళ్ళిళ్ళు చేశాడు. వాడు మాత్రం ఇంకా పెళ్ళి చేసుకోలేదు. ఎక్కువగా విజయవాడలో ఉంటాడు."


"ఏం ఉద్యోగమండీ?"

"మన ఎస్.ఇ. రైల్వేలో టీ.సీ.గా ఉన్నాడండీ."

పట్నాయక్ వెళ్ళాక జరిగింది నెమరేశాడు మాస్టారు. 'రెండేళ్ళలో మూడు పెళ్ళిళ్ళు - స్వంత డబ్బుతో. బి.ఏ. కూడా పాస్ అవలేదు.' తన దగ్గరే నిర్దాక్షిణ్యంగా డబ్బు తీసేసుకున్నాడు. ముప్పయి సంవత్సరాలు నీతులు బోధించి తను మాత్రం ఏం చేశాడు. అవకాశం కొద్దీ మనులుకున్నాడు.

'శిష్యుని చేతిలోనే పరాభవం!' ★

# గడి - నుడి - 8



గడి-నుడి-8కి సమాధానాలు పంపటానికి ఆఖరి తేదీ: 30-1-91.

పేరు ............................................

............................................

ఊరు ............................................

............................................

కత్తిరించండి

## ఆధారాలు

### అడ్డం

1. కృష్ణా తీరాన మహాపట్టణం
4. తాతకు నేర్పరానిది
5. పుత్రి వంటిది
6. విమోచనలో అధరం
10. మంపకారతోను, పద్యంతోను మొదలయ్యే మన్మథుడు
11. సూర్యుడు... ప్రముఖ తమిళ పత్రిక
13. కాయ కాదు, పక్వమైనదే తిరగబడింది
14. మరంతో అంతం... నీటి ప్రాణి
15. పంచతంత్రంలో రాజీ
18. ఈ సేన వారధి కట్టింది కదా!

### నిలువు

1. విద్యకు వికృతి
2. నరకాధిపతి త్రాడు. గోపీచంద్ నవల
3. ఇదొక చర్మ వాద్యం
4. కంచసకుడు... లంకాధిపతి
7. మార్కెట్... వీధితో అంతం
8. శ్వాసలు...
9. చూడరు అంటే రుచిగా ఉంటుంది
12. విజయ విలాసకృతి కర్త ఇంటి పేరు.. కూరతో అంతం
16. అగ్నిపర్వతం చిమ్మే ద్రవం
17. క్రింద కాదు... వ్యతిరేకం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | ■ | 1 ఏం | జా | 2 మ | ర | 3 లు | ■ | ■ |
| ■ | 4 మం | దు | ■ | ర | ■ | 5 జై | నం | ■ |
| 6 వి | ■ | ■ | 7 టం | క | ము | ■ | ■ | 8 అ |
| 9 దూ | తి | 10 క | ■ | తం | ■ | 11 దా | వ | ల |
| ష | ■ | మ్మ | ■ | ■ | ■ | రు | ■ | హా |
| 12 కు | డి | ■ | ■ | 13 వ | ■ | ■ | 14 తుం | బా |
| డు | ■ | ■ | 15 వి | రి | వి | ■ | ■ | డు |
| ■ | 16 మా | 17 ని | ■ | ణీ | ■ | 18 వే | లం | ■ |
| ■ | ■ | 19 శ | మం | త | క | ము | ■ | ■ |

## సమాధానాలు

గడి - నుడి 4కి సరైన సమాధానాలు రాసిన వారి పేర్లు:

పి. లక్ష్మి మురళీధర్, శ్రీమతి కె. ఎ. మణి [హైదరాబాద్], కె.ఎస్. రాజానందం, రాచర్ల సత్యవతి [బెంగుళూరు], మెట్లపల్లి భాగ్యలక్ష్మి, జోశ్యుల కనక దుర్గ, పి.ఎస్.ఎల్. సత్యవతి [విజయవాడ], పెనుమర్తి శ్రీనివాస్ [పాలకొల్లు], ఎమ్మెస్మూర్తి [తాళ్ళ రేవు], జల్దంకి వర్ధని [రాజోలు], డా. కె.జి. జయరామిరెడ్డి [ఈ. తంగ్రపాడు], పాములపర్తి శరత్ సిద్ధార్థ [వరంగల్], కొల్లా ఝాన్సీ [హిందూపురం], ఎస్.వి. భారతీ రమణరాజు [పత్తికొండ], పి. భాగ్యలక్ష్మి [గుంతకల్], కింజరాపు ఉమారాణి [శ్రీకాకుళం], పుల్లావంతుల విజయలక్ష్మి [నమనస], ఎం.కె. శాస్త్రి [ముంగండ], ఎ.వి. రమణ మూర్తి [దుద్దుఖల్లు], అయ్యగారి పట్టాభిరామం [నాగపూరు], కొణిదెన సుశీలా దేవి [అనంతపురం], డాక్టర్ శివభూషణం [కర్నూలు], పానుగంటి వేణుగోపాల కృష్ణారావు [రాజమండ్రి], లంక వేంకటలక్ష్మి [విజయనగరం].